
# సంక్షేమ పథకాలే.. గెలుపునకు పునాది రాళ్లు

- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌ది
- ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- బీఆర్‌ఎస్‌లో చేరిన నిజాంపేట కార్పొరేటర్ మాధవి
- గాజులరామారంలో 200మంది బీజేపీ, కాంగ్రెస్ నేతలు చేరిక



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ స్వతంత్ర కార్పొరేటర్ పైడి మాధవిని బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్

దుండిగల్, అక్టోబర్ 12 : పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్‌ఎస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని చెప్పారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ రోడామేస్త్రీ నగర్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సుమారు 200మంది మూసఖాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 22వ డివిజన్ కార్పొరేటర్ పైడి మాధవి తన అనుచరులతో కలిసి నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిజాంపేట్‌లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక రకాలైన సంక్షేమ పథకాలకు నేడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రతి సంక్షేమ పథకం పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు పునాది రాళ్లు అని, ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేసి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కో-ఆప్షన్ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం వైపే రాష్ట్ర ప్రజలు

మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న అల్వాల్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

మల్కాజిగిరి, అక్టోబర్ 12 : తొమ్మిదేండ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్శితులైన కాంగ్రెస్, బీజేపీ నేతలు కారెక్కుతున్నారని మల్కాజిగిరి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ డివిజన్ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో నంబర్ వన్ స్థానంలో ఉన్నదని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులకు రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో కమలం తిప్పలు

### ఇక్కడి నుంచి బీజేపీ పోటీ చేస్తుందా..?

- పోటీ చేసే అభ్యర్థులు ఉన్నారా..
- కమలం పార్టీలో కనిపించని కదలిక
- అయోమయంలో నియోజకవర్గం నేతలు
- ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి

సిటీబ్యూరో, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ) ఉప్పల్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం జోరందుకుంటే.. ఉప్పల్ నియోజకవర్గంలో ఎలాంటి ప్రచారం కనిపించడంలేదు. ఉప్పల్‌లో నియోజకవర్గం నుంచి బీజేపీ నుంచి పోటీ చేసే అభ్యర్థులు ఉన్నారా..? అసలు ఉప్పల్‌కు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తారా ? అసలు పోటీ చేస్తుందా? అన్న అంశాలపై రోజు రోజుకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క ఉప్పల్ నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతుంటే.. మిగిలిన పార్టీలకు చెందిన అభ్యర్థుల పేర్లు మాత్రం ఇంత వరకు ఖరారు కాలేదు. బీఆర్‌ఎస్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థితో పాటు క్యాడర్ కూడా డివిజన్ల వారీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. వాస్తవానికి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని గత నెలలో ఖరారు చేసినప్పటి నుంచే ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ప్రచారం ఊపందుకుంది. ఇప్పటికే నియోజకవర్గం మొత్తం చుట్టేశారు. అధికార పార్టీ ప్రచారం ఈ విధంగా ఉంటే.. ప్రతిపక్ష పార్టీలలో అభ్యర్థులు ఎవరో తెలియక పార్టీ క్యాడర్ అయోమయంలో ఉన్నారు. ముఖ్యంగా కమలం పార్టీలో ఎలాంటి కదలికలేదు. ఉప్పల్‌లో బీజేపీ అభ్యర్థి ఖరారు కాలేదు. దీంతో స్థానిక నేతలు, కార్యకర్తలు కూడా ప్రచారం చేయడంలో వెనుకపడ్డారు. ఎన్నికల ప్రచారం ఎక్కడా కనిపించడంలేదు. పదుల సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నా.. ప్రచారంలో ముందుకురావడం లేదు. గతంలో ఇక్కడ పనిచేసిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌ఎస్.ప్రభాకర్ అడపా దడప కార్యక్రమాలు చేస్తున్నా.. ఇప్పటి వరకు ఎన్నికల ప్రచారంలోకి రావడంలేదు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో అభ్యర్థి తెలియకపోవడం, ప్రచారంలో ముందుండి నడిపించే వ్యక్తి లేకపోవడంతో కాషాయదళం నేతలు తీవ్ర అయోమయంలో పడ్డారు.

### అసెంబ్లీ ఒంటరిపోరులో అరకొర ఓట్లే

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీకి 2009, 2018 ఎన్నికల్లో అరకొర ఓట్లే లభించాయి. 2009లో 17,394 ఓట్లు రాగా.. 2018 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి 26,798 ఓట్లు లభించాయి. టీడీపీతో బీజేపీ పొత్తులో భాగంగా 2014లో బీజేపీకి ఉప్పల్ టికెట్ కేటాయించగా విజయం సాధించారు. జీహెచ్‌ఎంసీకి జరిగిన 2016 ఎన్నికల్లోనూ బీజేపీ ఒక్క సీటు కూడా గెలువలేక పోయింది. ఆశించిన ఓట్లను రాబట్టలేకపోయింది. 2020 జరిగిన ఎన్నికల్లో గ్రేటర్‌లో బీజేపీకి కొంతమేర సీట్లు పెరిగినా.. ఉప్పల్ నియోజకవర్గంలో 10 సీట్లలో కేవలం 2 మాత్రమే గెలుచుకోగలిగింది. బీజేపీ ఒంటరిగా పోటీచేసినప్పుడు ఓట్లను రాబట్టలేకపోయింది. అయితే ఈ సారి ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేయడానికి ఎవరూ ముందుకు రావడంలేదని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతున్నది. బీజేపీ అసెంబ్లీ సమరంపై ప్రచారం ప్రారంభించకపోవడంపై నేతలు, కార్యకర్తలు నిరుత్సాహంలో ఉన్నారు.

ఆప్యాయంగా పలుకరిస్తూ..

# ఆశీర్వదించమని వేడుకుంటూ..!



రెండవ వార్డులో బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా ప్రచారం చేస్తున్న మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, దేవులపల్లి శ్రీనివాస్

### ప్రచారంలో దూసుకుపోతున్న కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్యనందిత

కంటోన్మెంట్, అక్టోబర్ 12 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి గులాబీ పార్టీకే పట్టం కట్టాలని కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత అన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించి, అన్నివర్గాలకు ఆపన్నహస్తం అందించిన ఘనత కేసీఆర్ సర్కారుదేనన్నారు. గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గం ఆరవ వార్డు పరిధిలోని జూపిటర్ కాలనీ, జవహర్ రైల్ కాలనీ, సిఖ్ రోడ్‌తో పాటు పలు ప్రాంతాల్లో లాస్యనందిత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. కాలనీవాసులను ఆప్యాయంగా పలుకరిస్తూ.. ముందుకు సాగారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలే నా బలమని, పార్టీ అభ్యర్థిగా నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్‌తో కలిసి పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రచారానికి అద్వితీయ స్పందన లభించింది. పలు కాలనీల వాసులు గులాబీపార్టీకి జై కొట్టారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్యనందితకు సంపూర్ణ మద్దతిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిరత్నం, శాంతికిరణ్, రామ్‌జీవన్, కృష్ణ, శేసురాజ్, మహేశ్ ఆగర్వాల్, పార్థు, భారతి, సోంబాబు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

### గెలిపించే బాధ్యత మీదే..

గెలిపించే బాధ్యత మీదే అయితే.. అభివృద్ధి బాధ్యత బీఆర్‌ఎస్ పార్టీదని అభ్యర్థి లాస్యనందిత స్పష్టం చేశారు. ఆయా వార్డులలోని పలువురు దివ్యాంగులను కలుసుకొని ముచ్చటించారు. ప్రతి గడపకు సంక్షేమం, ప్రతి గల్లీలో అభివృద్ధి కనబడుతుందన్నారు. ప్రతి సంక్షేమ పథకం అమల్లో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి నేరుగా అందుతుందని తెలిపారు.

### లాస్యనందితకు మద్దతుగా ప్రచారం

బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టి, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా, బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్యనందితను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ కంటోన్మెంట్ రెండవ వార్డులోని పలు ప్రాంతాల్లో మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ పాలకమండలి సభ్యులు దేవులపల్లి శ్రీనివాస్, నేతలు నర్సింహ, ప్రకాశ్, దేవరాజ్, పొన్నాల బాబు, మల్లేశ్, స్వామి, గణేశ్, నారాయణ, కృష్ణ పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి కృషి చేసిన బీఆర్‌ఎస్‌కే మా మద్దతు

ఎల్బీనగర్, అక్టోబర్ 12: దళితుల అభ్యున్నతికి పాటు పడిన బీఆర్‌ఎస్‌నే భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక నాయకులు తూర్పాటి చిరంజీవి, ఆడాల రమేష్ పేర్కొన్నారు. గురువారం కొత్తపేటలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక నాయకుడు కొమ్ము బాబు ఆధ్వర్యంలో శివాజీ యూత్ కమ్యూనిటీ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కొత్తపేటలో రెండు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతో పాటుగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి అందరూ మద్దతు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు జోగు రాములు, మల్లెపాక యాదగిరి, రుద్రాల స్వామి, ఏర్పుల గాలయ్య, ఏర్పుల యాదయ్య, డప్పు వినోద్, జోగు కృష్ణ, బాలాజీ గైక్వాడ్, కొమ్ము బాబు, కంతం శ్రీనివాస్, జలంధర్, మోరు సురేష్, జంగ్లీ కిషన్, రాసమల్ల శ్రీనివాస్, బాల నర్సింహ, శ్రీనివాస్, యాదగిరి, మహిళా నాయకురాళ్లు పద్మ, ప్రమీల, సరోజ, జగన్‌తో పాటుగా పలువురు పాల్గొన్నారు.



కొత్తపేట శివాజీ యూత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నాయకులు తూర్పాటి చిరంజీవి, ఆడాల రమేశ్, కొమ్ము బాబు తదితరులు